ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 96
పేజీలు : 6

శుక్రవారం, డిసెంబర్ 12, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## యస్.బి.ఐ.టి. లో ముగిసిన రెండు రోజుల హ్యాకథాన్

**టి మీడియా ,డిసెంబర్ 11, ఖమ్మం:**విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రెండు రోజుల హ్యాకథాన్ బుధవారంతో ముగిసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు మిగతా 6లో

# ప్రశాంతంగా ఎన్నికలు




## పాతర్లపాడులో సీపీఎం విజయం

### 12 వార్డులకు, 11 వార్డులలో విజయకేతనం

**టీ మీడియా, డిసెంబర్ 11,చింతకాని** :అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా సిపిఎం అభ్యర్థి 567 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు ..మొత్తం 12 వార్డులు ఉండగా 11 వార్డుల్లో విజయం సాధించారు ..దీంతో ఈ గ్రామంలో ఎర్రజెండాకు తిరుగులేదని మరోసారి గ్రామ ( ఎ ́ జ ల ం నిరూపించారు %ా %ఇటీవలే మాజీ సర్పంచ్ , సిపిఎం రాష్ట్ర నాయకులు మిగతా 6లో







### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -పోలింగ్ 90.08 శాతం నమోదు

**టి మీడియా ,డిసెంబర్ 11, ఖమ్మం:**మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తం ఖమ్మం జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో 90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విలువలు తెలిసిన వ్యక్తిని ప్రజా సమస్యలే ఎజెండా

### సర్పంచ్ బానోత్ సదర్ లాల్



**టీ మీడియా,అశ్వాపురం, డిసెంబర్ 11:** ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు వెళ్తానని వాటిని పూర్తి అయ్యేంతవరకు నిద్రపోనని మండలంలోని అశ్వాపురం గ్రామపంచాయతీని ప్రథమ స్థాయిలో నిలబెట్టే దిశగా పనిచేస్తానని అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా 648 మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్ధి గ ఘనవిజయం సర్పంచ్ సదర్ లాల్ అన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఆయనపై నమ్మకం ఉంచి ఓటువేసినమందుకు దన్యవాదాలు అన్నారు. నేను చేసిన ఉద్యోగంలో కార్మికుల వైపు ఒక ప్రధానమైన యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఇదే అశ్వాపురం గ్రామపంచాయతీకి నా సహచరధర్మచారిణి శారదా లాల్ సర్పంచ్ గా రెండు పర్యాయాలు పని చేసిన సమయంలో ప్రజలతో మమేకమైన విషయం పంచాయతీలో ప్రతి మూలలో ఏ సమస్య ఉన్నదనో ఇట్టే తెలిసే విధంగా ప్రజలలోకి వెళ్లి సమస్యను పరిష్కరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆ అనుభవంతోనే సర్పంచ్ ఎన్నికల బరిలో నిలబడుతున్నానని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్మకం ఉన్నదని అన్నారు. గ్రామపంచాయతీ లోని సమస్యల విషయమై మాట్లాడుతూ పంచాయతీలో అతిపెద్ద సమస్య డ్రైనేజీ సమస్యని వర్షాకాలం వస్తే అశ్వాపురం గ్రామపంచాయతీలో ఆ సమస్య తీవ్రతరం అవుతుందని వర్షపు నీరు ఎటు వెళ్ళాలో తెలియక ఇండ్లలోకి వెళ్ళటం వల్ల ఇండ్లు కూలిపోయిన,మునిగిపోయిన సందర్భాలు ఉన్నాయని మొట్టమొదటగా డ్రైనేజీ సమస్యను ఎంత ఖర్చైనా పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.ప్రధాన రహదారి వెంబడి వ్యాపార సముదాయాలలో ఈ సమస్య పెద్దగా ఉన్నదని అది పరిష్కరించే దిశగా అటువైపే మొదటి అడుగు అన్నారు. గ్రామపంచాయతీలో సిమెంట్ రోడ్లు మరొక ప్రత్యేక మని ఎక్కడ మట్టి రోడ్డు ఉండకుండా చేయడమే లక్ష్యమని ప్రతి ఒక్క వీధిలో కరెంటు ఉండే విధంగా వీధి స్తంభాలు, లైట్లు వాటి నిర్వహణ పనితీరు పై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. గ్రామపంచాయతీలోని మరొక సమస్య సంత నిర్వహణ సంత దుకాణాలు మండల రెవెన్యూ కార్యాలయం దారిలో ప్రధాన రహదారిపై ఉండటం వల్ల రాకపోకలకు వాహనాలకు ప్రజలకు ఇబ్బంది అని భారజల ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో సంత నిర్వహణకు ప్రత్యేక స్థలాన్ని ప్రధాన రహదారి వెంబడి కాకుండా ప్రజలకు చేరువలో ఉండే విధంగా చేస్తానని అన్నారు. పంచాయతీలో మరొక అతిపెద్ద సమస్య చెత్త. గ్రామపంచాయతీని పరిశుభ్రతగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తానని ప్రధాన రహదారి వెంబడి కూడలిలో పంచాయతీలోని వీధులలో చెత్త కుండీలు ఏర్పాటు చేసి ఏ వీధిలో కూడా చెత్తను ఉంచకుండా ప్రతి వీధి పరిశుభ్రతగా ఉంచే విధంగా స్వచ్ఛ అశ్వాపురం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. పంచాయతీలోని ప్రతి సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తానని చివరగా నన్ను నమ్మి ఓటేసిన ప్రజలకు వారి రుణం తీర్చుకునే విధంగా ఏ సమస్య అయినా మిగతా 2లో

## మెప్మా కలెక్షన్స్ ఏంటీ చెప్మా

### -విధివ్యాపారులు ప్రాంగణం లో వసూళ్లు

### -డ్వాక్రా గ్రూప్ లో బినామి రుణాలు

**టి మీడియా,డిసెంబర్ 11,ఖమ్మం బ్యూరో** :పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా )లో భారీగా అవినీతి ఆరోపణ లు ఉన్నయి.దీర్ఘకాలంగ బాధ్యతల్లో ఉన్న అధికారిణి కేంద్రం గ వసూళ్లు పర్వం అనే ఆరోపణ లు ఉన్నాయి.నగరం లోని పాత బస్టాండ్ ఎదురగా ఉన్న వీధి వ్యాపారులు ప్రాంగణం లో ఒక్కొక్కరి వద్ద రు 10 వేలు వసూలు చేసి కనీసం రసీదు కూడ ఇవ్వక పోవడం రచ్చకు దారి తీసింది.అక్కడి వ్యాపారులు మధ్య చిచ్చు పెట్టి రెండు గ్రూప్ లు గ విడదీయటం లో కీలక పాత్ర వహించటం లో మెప్మా లోని కొంతమంది కీలక పాత్ర వహించారు అనేది స్పష్టం అవుతోంది.ఇప్పటికే డ్వాక్రా గ్రూప్ లు సభ్యులు పేరుతో వారికీ తెలియకుండ కోట్ల రూపాయలు బినామి రుణాలు తీసుకొన్న సంఘటన లు అనేకం ఉన్నాయి.రుణాలు మంజూరి లో 5 నుండి 10 శాతం కమిషన్ ల ఆరోపణలు ఉన్నాయి.



**విధి వ్యాపారు లు అంటే..**

విధి వ్యాపారు లు అనే దానికి కేంద్రం స్పష్టం గ నిర్వచనం ఇచ్చింది.ఇప్పటికే విధులు లో రోడ్ల వెంబడి దీర్ఘ కాలంగా వ్యాపారం చేసే వారిని కమిటీ వేసి గుర్తించాలి.ఫోటో లు తీయాలి.ఒక్కో వ్యాపారికి ప్రత్యేక ప్రొఫైల్ తయారు చెయాలి.ఆ లిస్టు కు కలెక్టర్ ఆమోదం పొందాలి.అందుకు విరుద్ధంగా రాజకీయ నాయకులు చెప్పిన వారిని, మిగతా 2లో



# పాలేరులో కాంగ్రెస్ పవర్ షో'



**-తిరుమలాయపాలెలో తమ్ముడు-**

**నేలకొండపల్లిలో మేనల్లుడు**

**-ప్రచార వేగాన్ని రెట్టింపు**

**చేసిన అధికార పక్షం**

**టీ మీడియా,అశ్వాపురం, డిసెంబర్ 11తిరుమలాయపాలెం/నేలకొండపల్లి :** రెండో విడత గ్రామపంచాయతీ ప్రచారం ముగియడానికి కేవలం ఒకరోజు మాత్రమే మిగులుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకలాపాలను మరింత వేగవంతం చేసింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి హడావిడి చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు.
తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముజాహిద్‌పురం, కాకరవాయి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో మంత్రి మేనల్లుడు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగాపురం తండా, అప్పలనరసింహాపురం, రాయగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజల మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వారు మాట్లాడుతూ...పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో పాలేరు అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోంది. గ్రామ స్థాయిలో ఈ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ , మిత్రపక్షాలు బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు గెలవాలి" అని పిలుపునిచ్చారు.మంత్రి పొంగులేటి తమ్ముడు ప్రసాద్ రెడ్డి... మేనల్లుడు దయాకర్ రెడ్డి ఇద్దరూ ప్రచార రంగంలో దూకుడుగా దిగడంతో పాలేరు మొత్తం కాంగ్రెస్ శక్తి ప్రదర్శనతో కోలాహలంగా మారింది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతల జోరు, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం ఇవి రెండూ అధికార పార్టీకి అనుకూలంగా వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.



## వాటర్ ట్యాంక్ ఎక్కిన వృద్ధురాలు

**-సిపిఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి రాయల రాకతో కిందికి**

**టీ మీడియా, డిసెంబర్ 11, ముదిగొండ:** వాటర్ ట్యాంక్ ఎక్కి వయోవృద్ధురాలు అల్చల్ చేస్తూ,ఆందోళన కలిగించిన సంఘటన మండలపరిధిలో వెంకటాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.వివరాలు ఇలా..
వెంకటాపురం గ్రామానికి చెందిన వయోవృద్ధురాలు 94 సంవత్సరాలు ఉన్న బంక భద్రమ్మ అనే మహిళ గ్రామంలోనే వాటర్ ట్యాంకు దగ్గరకు వచ్చి వాటర్ ట్యాంకును,పూర్తిస్థాయిలో ఎక్కి నిలబడి హల్చల్ చేసి ఆందోళన కలిగించింది.వాటర్ ట్యాంక్ దారిన,పోతున్న గ్రామపంచాయతీ సిబ్బంది గమనించి ఆమెను వాటర్ ట్యాంకు ఎక్కి, దించేందుకు ప్రయత్నం చేయగా,సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు ఇక్కడికి వస్తేనే వాటర్ ట్యాంక్ దిగుతానని పట్టు పట్టింది.దీంతో, పంచాయతీ సిబ్బంది వెంటనే రాయలకు ఫోను ద్వారా సమాచారం అందించి. వృద్ధురాలికి రాయల వెంకటేశ్వర్లు వస్తున్నారని, చెప్పి,ఆమెను సిబ్బంది కిందికి దించారు.రాయల వెంకటేశ్వర్లు వచ్చి,వృద్ధురాలతో మాట్లాడటంతో ఆమె సంతోషాన్ని వెల్లబుచ్చింది.రాయల వెంకటేశ్వర్లు పట్ల ఆమె అభిమానాన్ని చాటుకుంది.ఈఘటన,ఈప్రాంతంలో సంచలనంగా మారి,పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## నెల్లికుదురు మండలం 87. 6% పోలింగ్



**టి మీడియా ,డిసెంబర్ 11, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో సర్పంచి వార్డు సభ్యుల ఎలక్షన్లు గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. మండలంలో 87. 6% పోలింగ్ జరిగినట్లు ఆయన చెప్పారు. 35,095 తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోగా పురుషులు 17,456, మహిళలు 17,635 గా ఉన్నట్లు తెలిపారు.



## కారేపల్లి లో ఘనంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

**టీ మీడియా, డిసెంబర్ 11, సింగరేణి ( కారేపల్లి):** కారేపల్లి లో గల సాయిబాబా గుడి నందు అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్ కంపెనీ మేనేజర్ గుగులోతు రవి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఎంతో కఠినం,పవిత్రమని,అయ్యప్ప మకర జ్యోతి పీఠం మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ సందర్భంగా బెల్ కంపెనీ మేనేజర్ రవి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదానాన్ని గురుస్వాములతొ కలసి ఆయన ప్రారంభించారు.అయ్యప్ప దీక్ష మాలధారుల,భక్తుల కోరికలు నెరవేరాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరుముడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు.అనంతరం గురు స్వాములు గుగులోతు రవి కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు,పోలగాని శ్రీను, మేదరి వీర ప్రతాప్ (టోనీ), తురక నారాయణ, అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## పోలంపల్లి సర్పంచ్ బరిలో రంగీ తేజ్వా నాయక్

**విజయం వైపు అడుగులు**

**కత్తెర గుర్తు గెలుపు ఖాయం**

**అంటున్న గ్రామ ప్రజలు**



**టీ మీడియా, డిసెంబర్ 11, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుతో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి రంగీ తేజ్వా నాయక్ కు గ్రామ పెద్దలు, మహిళలు, యువత విభాగాల మద్దతుతో శక్తివంతమైన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగల నాయకత్వం తమదేనని, గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబడి తమ ఆశయాలను ప్రజలకు తెలియజేశారు.గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని పేర్కొన్న ఆమె– మీ ఒక్క ఓటు నాకు శక్తి%ా% మీ ఆశలను నెరవేర్చడానికి అవకాశం ఇవ్వండి,కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేయండి అని గ్రామస్థులను కోరారు.అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నట్టు ఆమె స్పష్టం చేశారు. గ్రామంలోని పెద్దలు, మహిళా సంఘాలు, యువత పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది.గ్రామ ప్రజల ఆశీస్సులతో, ఈనెల 17 వ తారీకున జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామనే నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.



## అమ్మ అమృతుల్య షాప్ ను ప్రారంభించిన

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**టి మీడియా,డిసెంబర్ 11,ఖమ్మం** :నగరంలోని సాయి గణేష్ నగర్ నందు అమ్మ అమృతుల్య టీ షాప్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అలాగే మరికొందరికి ఉపాధి కల్పించలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఉన్నం రాజశేఖర్,పత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల గెలుపుకై ముమ్మర ప్రచారం

**ఇంటి ఇంటికి తిరిగిన దండి సురేష్**

**మీడియా , డిసెంబర్ 11, ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు, సిపిఐ తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు చింతపల్లి, ఆరె కోడు , ఆరెకోడు తండా, కస్నా తండా, గూడూరు పాడు, కామంచికల్, పడమటి తండా గ్రామాలలో అభ్యర్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. అలాగే నిర్వహించిన ప్రచార జాతాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ అభ్యర్థుల విజయానికై గూడూరు పాడులో ప్రసంగించారు. కొనసాగిన ప్రచారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రజల ఆధార అభిమానాలతో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్ , చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, కళాకారుడు సతీష్, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాతర్లపాడు లో సీపీఎం విజయం

సామినేని రామారావు హత్య జరిగింది . ఆయనకు ఈ తీర్పు ద్వారా మరోసారి గ్రామ ప్రజలు ఘనమైన నివాళులు అర్పించినట్టైంది .. జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారిన ఈ హత్య విషయంపై ఇప్పటివరకు హంతకులు ఎవరు అనేది నిగ్గ తేలకపోవడం చర్చనీయాంశంగా మారింది ..

## మెప్మా కలెక్షన్స్ ఏంటీ చెప్మా

తమకు వ్యక్తిగతంగా లబ్ది చేసే వారికీ ప్రాంగణం లో షాప్ లు కేటాయించారు

**అక్రమ లీజులు**

ప్రాంగణం లో షాప్ లు కాకుండా బైట కూడా అమ్ముకొనే వారికీ జాగాలు కేటాయించి గంటల లెక్కన కిరాయి వసూళ్లు జరిగితున్నాయి.ఒక చోట లీడర్ కనుసన్న ల్లో ఇది అంత జరుగుతోంది.250 మంది వరకు ప్రాంగణం లో ఉండ గా వారు అంత 30 కుటుంబాలు కు చెందిన బందు వర్గాలు గ ఆరోపణ లు ఉన్నాయి.

**వసూళ్లు కేంద్రం**

ఈ ప్రాంగణం కొంతమంది అక్రమ వసూళ్ల కేంద్రం గ మారింది అనే ఆరోపణలు ఉన్నుయి.ఉపాధి కన్న వసూళ్లు కు ప్రాధాన్యత అందుకు మేప్మా లోని కొంతమంది సహకారం ఉంది అనేది తెలుస్తోంది.

**( మరి కొన్ని వివరాలు మరో కదనం లో )**

79 మధిర (ని) మధిర (మం) నాగవరప్పాడు ఈశ్వరమ్మ కాంగ్రెస్
80 వైరా (ని) వైరా (మం) నారపనేనిపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్
81 మధిర (ని) బోనకల్లు (మం) నారాయణపురం శ్రీనివాసరావు కాంగ్రెస్
82 మధిర (ని) మధిర (మం) నిధానపురం రత్నకుమారి కాంగ్రెస్
83 మధిర (ని) చింతకాని (మం) నేరడ నేతాజీ సిపిఐ
84 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) పంగిడి స్వాతి కాంగ్రెస్
85 మధిర (ని) చింతకాని (మం) పందిళ్లపల్లి పద్మ సిపిఎం
86 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) పరికలబోడుతండా శిరీష కాంగ్రెస్
87 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) పాపటపల్లి ద్రాక్షవతి కాంగ్రెస్
88 వైరా (ని) వైరా (మం) పాలడుగు నర్సింహారావు కాంగ్రెస్
89 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) పుటాణితండా చిన్నా కాంగ్రెస్
90 వైరా (ని) వైరా (మం) పుణ్యపురం మరియమ్మ కాంగ్రెస్
91 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) పువ్వాడనగర్ సిద్ధిఖ్ కాంగ్రెస్
92 వైరా (ని) కొణిజెర్ల (మం) పెద్దగోపతి సునిత టిడిపి
93 మధిర (ని) ఎర్రుపాలెం (మం) పెద్దగోపవరం చెన్నమ్మ కాంగ్రెస్
94 మధిర (ని) బోనకల్లు (మం) పెద్దబీరవల్లి కోటేశ్వరరావు సిపిఎం
95 వైరా (ని) కొణిజెర్ల (మం) పెద్దమునగాల మరియమ్మ కాంగ్రెస్
96 మధిర (ని) చింతకాని (మం) ప్రొద్దుటూరు కృష్ణయ్య కాంగ్రెస్
97 మధిర (ని) ఎర్రుపాలెం (మం) బంజర అన్నపూర్ణ కాంగ్రెస్
98 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) బద్యాతండా పెంట్యా బీఆర్ఎస్
99 మధిర (ని) మధిర (మం) బయ్యారం కల్యాణ చక్రవర్తి కాంగ్రెస్
100 మధిర (ని) చింతకాని (మం) బస్వాపురం నర్సింహారావు సిపిఐ
101 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) బావోజీతండా మంగి కాంగ్రెస్
102 మధిర (ని) ఎర్రుపాలెం (మం) బుచ్చిరెడ్డిపాలెం లాలయ్య బీఆర్ఎస్
103 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) బూడిదంపాడు విజయకుమారి కాంగ్రెస్
104 మధిర (ని) చింతకాని (మం) బొప్పారం రహమతుల్లా బీఆర్ఎస్
105 వైరా (ని) కొణిజెర్ల (మం) బోడియాతండా భద్రకాళి కాంగ్రెస్
106 మధిర (ని) బోనకల్లు (మం) బోనకల్లు జ్యోతి బీఆర్ఎస్
107 మధిర (ని) బోనకల్లు (మం) బ్రాహ్మణపల్లి కనకతార కాంగ్రెస్
108 మధిర (ని) ఎర్రుపాలెం (మం) భీమవరం నాగేశ్వరరావు కాంగ్రెస్
109 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) మంగ్యాతండా భార్గవి కాంగ్రెస్
110 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) మంచుకొండ శంకర్ బీఆర్ఎస్
111 మధిర (ని) చింతకాని (మం) మత్కేపల్లి ద్రౌపతి కాంగ్రెస్
112 మధిర (ని) మధిర (మం) మల్లారం లక్ష్మీ సిపిఎం
113 వైరా (ని) కొణిజెర్ల (మం) మల్లుపల్లి చింతామని కాంగ్రెస్
114 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) మల్లేపల్లి భద్రి కాంగ్రెస్
115 మధిర (ని) మధిర (మం) మహదేవపురం నాగేశ్వర రావు బీఆర్ఎస్
116 మధిర (ని) మధిర (మం) మాటూరు పుల్లారావు బీఆర్ఎస్
117 మధిర (ని) మధిర (మం) మాటూరుపేట పూర్ణమ్మ కాంగ్రెస్
118 మధిర (ని) ఎర్రుపాలెం (మం) మామునూరు ఎస్ కే సాహెబ్ కాంగ్రెస్
119 మధిర (ని) ఎర్రుపాలెం (మం) మీనవోలు కనకమ్మ కాంగ్రెస్
120 మధిర (ని) మధిర (మం) మునగాల నాగేశ్వరరావ్ను కాంగ్రెస్
121 మధిర (ని) ఎర్రుపాలెం (మం) ములుగుమాడు తిరుపతమ్మ కాంగ్రెస్
122 మధిర (ని) బోనకల్లు (మం) ముష్టికుంట్ల నాగేశ్వరరావు కాంగ్రెస్
123 వైరా (ని) వైరా (మం) ముసలిమడుగు నాగార్జున కాంగ్రెస్
124 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) మూలగూడెం రవిందర్ బీఆర్ఎస్
125 వైరా (ని) కొణిజెర్ల (మం) మేకలకుంట అనిత కాంగ్రెస్
126 మధిర (ని) బోనకల్లు (మం) మోటమర్రి సురేశ్ కాంగ్రెస్
127 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) రఘునాథపాలెం కృష్ణారావు కాంగ్రెస్
128 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) రజబ్అలీనగర్ ధర్మి కాంగ్రెస్
129 మధిర (ని) చింతకాని (మం) రాఘవపురం కోటమ్మ సిపిఐ
130 మధిర (ని) ఎర్రుపాలెం (మం) రాజుపాలెం మరియమ్మ బీఆర్ఎస్
131 మధిర (ని) ఎర్రుపాలెం (మం) రాజులదేవరపాడు అనూష కాంగ్రెస్
132 వైరా (ని) కొణిజెర్ల (మం) రాజ్యతండా పుష్పవతి కాంగ్రెస్
133 మధిర (ని) బోనకల్లు (మం) రాపల్లి వెంకటరావమ్మ కాంగ్రెస్
134 మధిర (ని) చింతకాని (మం) రామకృష్ణాపురం నాగలక్ష్మీ కాంగ్రెస్
135 మధిర (ని) మధిర (మం) రామచంద్రాపురం లీల కాంగ్రెస్
136 వైరా (ని) కొణిజెర్ల (మం) రామనర్సయ్యనగర్ కిరణ్ కాంగ్రెస్
137 మధిర (ని) బోనకల్లు (మం) రామాపురం మంగమ్మ కాంగ్రెస్
138 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) రాములుతండా వెంకట్రామ్ కాంగ్రెస్
139 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) రామ్‌క్యా తండా మారుతి బీఆర్ఎస్
140 మధిర (ని) బోనకల్లు (మం) రాయన్నపేట రామకోటేశ్వరరావు కాంగ్రెస్
141 మధిర (ని) మధిర (మం) రాయపట్నం గోపి బీఆర్ఎస్
142 వైరా (ని) వైరా (మం) రెబ్బవరం జ్యోతి కాంగ్రెస్
143 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) రేగులచెలక రమాదేవి కాంగ్రెస్
144 మధిర (ని) చింతకాని (మం) రేపల్లెవాడ అంబిక కాంగ్రెస్
145 మధిర (ని) ఎర్రుపాలెం (మం) రేమిడిచర్ల వరప్రసాదరావు కాంగ్రెస్
146 మధిర (ని) చింతకాని (మం) రైల్వే కాలనీ నాగేంద్ర సిపిఎం
147 మధిర (ని) మధిర (మం) రొంపిమల్ల మల్లేశ్వరి బీఆర్ఎస్
148 మధిర (ని) ఎర్రుపాలెం (మం) లక్ష్మీపురం నాగిరెడ్డి కాంగ్రెస్
149 మధిర (ని) చింతకాని (మం) లచ్చగూడెం రజిని కాంగ్రెస్
150 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) లచ్చిరాంతండా సుశీల బీఆర్ఎస్
151 వైరా (ని) కొణిజెర్ల (మం) లింగగూడెం వెంకటేశ్వరరావు కాంగ్రెస్
152 వైరా (ని) వైరా (మం) లింగన్నపాలెం ప్రరశురాముడు కాంగ్రెస్
153 మధిర (ని) మధిర (మం) వంగవీడు నాగమణి బీఆర్ఎస్
154 మధిర (ని) చింతకాని (మం) వందనం నాగేశ్వరర్గావు కాంగ్రెస్
155 వైరా (ని) వైరా (మం) వల్లాపురం హనుమంతరావు కాంగ్రెస్
156 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) వి.ఆర్.బంజర రమణ కాంగ్రెస్
157 మధిర (ని) ఎర్రుపాలెం (మం) విద్యానగర్ వజ్రమ్మ కాంగ్రెస్
158 వైరా (ని) వైరా (మం) విప్పలమడక చక్రపాణి కాంగ్రెస్
159 మధిర (ని) ఎర్రుపాలెం (మం) వెంకటాపురం గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్
160 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) వేపకుంట్ల రమాదేవి బీఆర్ఎస్
161 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) శివాయిగూడెం సునీత బీఆర్ఎస్
162 వైరా (ని) కొణిజెర్ల (మం) సాలెబంజర శ్రీను బీఆర్ఎస్
163 వైరా (ని) కొణిజెర్ల (మం) సింగరాయపాలెం నాగరాజు సిపిఎం
164 మధిర (ని) మధిర (మం) సిద్దినేనిగూడెం వెంకటరావమ్మ కాంగ్రెస్
165 వైరా (ని) వైరా (మం) సిరిపురం (కేజీ) శ్రీనివ్వాసరావు బీఆర్ఎస్
166 మధిర (ని) చింతకాని (మం) సీతంపేట మణి కాంగ్రెస్
167 మధిర (ని) బోనకల్లు (మం) సీతానగరం భిక్షవమ్మ బీఆర్ఎస్
168 ఖమ్మం (ని) రఘునాథపాలెం (మం) సూర్యతండా సక్రి కాంగ్రెస్
169 మధిర (ని) మధిర (మం) సైదెల్లిపురం ధనలక్ష్మీ కాంగ్రెస్

## (టి మీడియా ,డిసెంబర్ 11,మంచిర్యాల)

క్రమ సంఖ్య నియోజకవర్గం మండలం పంచాయతీ అభ్యర్థి పార్టీ
1 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) అంకత్‌పల్లి లింగంపల్లి లత కాంగ్రెస్
2 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) అల్లిపూర్ కొత్తపల్లి కళ ఇతరులు
3 ఖానాపూర్ (ని) జన్నారం (మం) ఇందన్‌పల్లి గుగ్లావత్ శంకర్ ఇతరులు
4 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) ఎల్లారం గొడెశాల రాజేష్ బీఆర్ఎస్
5 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కన్నెపల్లి చుంచు నగేష్ కాంగ్రెస్
6 ఖానాపూర్ (ని) జన్నారం (మం) కమాన్‌పల్లి పేరం శ్రీనివాస్ బీఆర్ఎస్
7 మంచిర్యాల (ని) హాజీపూర్ (మం) కర్ణమామిడి భూమయ్య బొడ్డు కాంగ్రెస్
8 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కర్నపేట్ అజ్మీర సుభాష్ ఇతరులు
9 ఖానాపూర్ (ని) జన్నారం (మం) కలమడుగు బొంతల నాగమణి కాంగ్రెస్
10 ఖానాపూర్ (ని) జన్నారం (మం) కవ్వాల్ లకావత్ సక్రు ఇతరులు
11 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కాసిపేట లక్కాకుల వనిత ఇతరులు
12 ఖానాపూర్ (ని) జన్నారం (మం) కిష్టాపూర్ వాసాల నరేష్ బిజెపి
13 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కొండాపూర్ ఇప్ప రవళి కాంగ్రెస్
14 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కొత్త మామిడిపల్లి కస్తూరి చిన్న పోశం
కాంగ్రెస్
15 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) కొత్తకొమ్ముగూడ సందేల సుజాత
కాంగ్రెస్
16 ఖానాపూర్ (ని) జన్నారం (మం) కొత్తపేట దినేష్ కుమార్‌పవార్ ఇతరులు
17 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) కొత్తూరు నల్లపు రజితకాంగ్రెస్
18 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) కొర్విచెల్మ సరళ సోనియ కాంగ్రెస్
19 మంచిర్యాల (ని) హాజీపూర్ (మం) గడ్పూర్ గునిగంటి స్వప్న కాంగ్రెస్
20 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) గుడిరేవు కళావతి శేఖర్ శాంతాపురి కాంగ్రెస్
21 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) గుల్లకోట దేవి దేవమణి కాంగ్రెస్
22 మంచిర్యాల (ని) లక్సెట్టిపేట (మం) చందారం ఇస్లావత్ కళ కాంగ్రెస్
23 ఖానాపూర్ (ని) జన్నారం (మం) చింతగూడ సుతారి సుమలత బీఆర్ఎస్
24 ఖానాపూర్ (ని) జన్నారం (మం) చింతపల్లి పంజాల సురేష్ బీఆర్ఎస్
25 మంచిర్యాల (ని) హాజీపూర్ (మం) చిన్నగోపాల్‌పూర్ జుగునాక రాజేష్
కాంగ్రెస్
26 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) చెల్కగూడ అత్రం శాంకరి బీఆర్ఎస్
27 ఖానాపూర్ (ని) జన్నారం (మం) జన్నారం అజ్మీర కళావతి కాంగ్రెస్
28 మంచిర్యాల (ని) హాజీపూర్ (మం) టీకన్‌పల్లి బూర్ల తిరుపతమ్మ ఇతరులు
29 ఖానాపూర్ (ని) జన్నారం (మం) తపాల్‌పూర్ మురిమడుగుల కవిత కాంగ్రెస్
30 మంచిర్యాల (ని) దండేపల్లి (మం) తానిమడుగు మాలావత్ నందిని కాంగ్రెస

## విలువలు తెలిసిన వ్యక్తిని ప్రజా సమస్యలే ఎజెండా

కచ్చితంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అశ్వాపురం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో నా యొక్క అనుభవము వయస్సు సర్పంచిగాఉపయోగపడతాయని ప్రతి ఒక్క ఓటరు ఆయనపై నమ్మకం ఉంచి ఓటువేసినమందుకు దన్యవాదాలు అన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన రెండు రోజుల హ్యాకథాన్

సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హ్యాకథాన్ లో భాగంగా 35 బృందాలు పాల్గొనగా విద్య, ఆరోగ్య, వ్యవసాయ, స్వేచ్ఛ, ఆర్థిక రంగం, గ్రీన్ ఎనర్జి, వినోధం వంటి థీమ్స్ పై విద్యార్థులు వారి వారి ఆలోచనలను ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి తెలిపారు. మూడు అంచలుగా పరీక్షించి విజేతలను ఎంపిక చేసినట్లు, గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గెలుపొందిన వారిలో మొదటి స్థానంలో జె. పార్థు. కె. ఆదర్ష్, బి. అభిలాష్, ద్వితియ స్థానంలో బి. జషిక, కె. ఖ్యాతి, పి. హాసిని తృతీయ స్థానంలో కె. చరణిశ్రీ, పి. శ్రీకృతిక, యల్. అమృత, యమ్. నమ్రత నిలిచారని ప్రకటించారు. మిగిలిన స్థానాలలో టెక్ స్పార్క్, క్యాంపస్ మార్ట్, ఐడియా ఆర్కిటెక్స్, ఉత్తమ ప్రదర్శనకు గాను స్వప్నిక, యు. జయశ్రీ నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్ క్యుబేషన్ సెల్ ఇనఛార్జ్ డా? మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా? అమిత్ బింధాజ్, డా? చరణ్ సింగ్, డా? సుప్రియ, డా? స్ఫూర్తి, డా? పద్మావతి, డాఎం పి. రామకృష్ణ, యస్. నాగమణి, డా? జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.